సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 24, సెప్టెంబర్ 2024 పేజీలు - 8

# ప్రజావాణీలోని ధరఖాస్తులను వెంటనే పరిష్కరించండి



## – కలెక్టర్ హనుమంత్ కే.జండగే

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రతి సోమవారం జిల్లా నలుమూల నుండి ప్రజల నుండి వస్తున్న ధరఖాస్తులను సంబందిత ఆధికారులు వెంటనే తగిన పరిష్కారం చూసాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యలయంలోని ప్రజావాణీ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఆదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గంగాధర్‌తో కలసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.అనంతరం కలెక్టర్ మాటలాడుతు మొత్తం 99 ధరఖాస్తులు వచ్చాయని అందులో రెవిన్యూ శాఖ-64,జిల్లా శిశు సంక్షేమ శాఖ-5,జిల్లా పంచాయితి అధికారికి-7,మున్సిపాలిటి భువనగిరి-4,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి-8,పోలీష్ శాఖ-2,ఎంప్లాయిమెంట్,ఆగ్రికల్చర్,పంచాయితీ రాజ్,లీడ్ భ్యాంక్,ఏడి లాండ్ అండ్ సర్వే,గృహ నిర్మాణం,సివల్ సప్లై,ట్రీన్స్‌కో నుండి ఒక్కోటి చోప్పున వచ్చినట్టు తెల్పారు.ఈ కార్యక్రమములో జిల్లా ముఖ్య నిర్వహణ అధికారి శోభారాణి,జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి నాగిరెడ్డి,కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్,సుపరిండెంట్ రవి కుమార్,అయి శాఖల అధికారులు పాల్గోన్నారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వం

## ఎమ్మెల్యే మందుల సామేల్

వివరాలు 8లో

# వచ్చిందే టైం... చేసిందే డ్యూటీ...!

### ఉదయం 11 గంటలకు కూడా కార్యాలయానికి రాని ఎంపీడీవో అధికారులు

### ఇష్టారాజ్యాంగ విధులకు హాజరవుతున్న ఉద్యోగులు

### అధికారుల రాకపోకల పై ప్రజలు అసహనం వ్యక్తం






రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయం అధికారులు సమయపాలన పాటించకుండా ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తున్నారు. సోమవారం జర్నలిస్ట్ బృందం ఉదయం 10:30 నుండి 11:30 వరకు కార్యాలయం వద్ద ఫోకస్ పెట్టగా గతంలో ప్రజలు చెప్పిన ఫిర్యాదులు నిజమని రుజువయ్యాయి. కార్యాలయ బాస్ అయిన ఎంపీడీవో నాగవేణి 11:30 నిమిషముల వరకు కార్యాలయానికి రాలేదు. వివరాల కోసం ఫోన్ చేయగా స్పందించలేదు. ఎంపీఓ కిషన్ 12 గంటల వరకు కూడా రాలేదు. ఈ విషయంపై ఎంపీడీవో ను వివరణ కోరగా కాల్వపల్లి, నమిల గ్రామాలను సందర్శించినట్లు, ఎంపీఓ టూర్ వివరాలు తెలియదని సమాధానం ఇచ్చారు. జర్నలిస్టుల బృందం కార్యాలయం వద్ద ఉన్న గంటన్నర సమయంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు మహిళలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు పరిష్కారం కోసం సలహా కోసం రాగా అతి ముఖ్యమైన ఎంపీడీవో, ఎంపీవో అధికారులు అందుబాటులో లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ విషయంపై స్పందించాలని కోరారు. గతంలో కూడా ప్రజల నుండి ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పటికీ అట్టి విషయాన్ని ఎంపీడీవో, ఎంపీవో సూపరింటెండెంట్‌ల దృష్టికి జర్నలిస్టుల బృందం తీసుకెళ్లగా ఫలితం లేనట్లుగానేసోమవారం సంఘటన వల్ల అర్థమవుతుంది. ఎంపీడీవో కార్యాలయంలో సమయపాలన పాటించని వివరాలు వీడియోలను జిల్లా కలెక్టర్ డిపిఓ జిల్లా కలెక్టర్ సీసీలకు జర్నలిస్టుల బృందం వాట్సాప్ ద్వారా పంపారు.

### గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీటికి ఇబ్బంది లేకుండా

# ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలి

### - ప్రభుత్వాసుపత్రులలో సాధారణ ప్రసవాలు అయ్యేలా వైద్యాధికారులు చూడాలి

### - అన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విజయ డైరీ పాలని వాడాలి

### - జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన జిల్లా అధికారులతో సమ్మిళిత సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి తక్షణమే చికిత్స అందించే ఏర్పాట్లు ఉండాలని, ముఖ్యంగా డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ

మిగతా 2లో

# కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో నేడు మంత్రి పర్యటన



కోదాడ, మేజర్‌న్యూస్ : భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో ఇటీవల వర్షాలకు గండ్లు పడ్డ కాలువలు చెరువుల మరమ్మత్తు పనులను పరిశీలిస్తారని సోమవారం మంత్రి కార్యాలయం నుండి ఒక ప్రకటన వెలబుచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గంలో బయలు కాగిత రామచంద్రపురం వద్దా కాలువ గండి పడిన ప్రదేశానికి చేరుకొని మరమ్మత్తు పనుల పరిశీలన చేస్తారని,

మిగతా 2లో

# గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 57 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత

మిగతా 2లో

# బడ్డీ కోట్లు తొలగించవద్దు అని ఎమ్మెల్యే పద్మమ్మకు వినతి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న బడ్డీ కొట్లను తొలగించకుండా చూడాలని పలువురు చిరు వ్యాపారులు సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మమ్మని కలిసి వినతి పత్రం అందించారు. గత 20 సంవత్సరాలుగా చిన్న చిన్న బడ్డీ కోట్లు పెట్టుకుని ఉపాధి పొందుతూ బతుకుతున్నామని ఇటీవల కోర్టు వారు బడ్డి కోట్లను తొలగించాలంటూ నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై 30 కుటుంబాలు బతుకుతున్నాయని మానవతా దృక్పథంతో తమ బడ్డీ కోట్లను తొలగించకుండా చూడాలంటూ ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు తొలగించబోమని అతి త్వరలో పురపాలక సంఘం తరపున దుకాణాలు నిర్మించి ఉపాధి చూపిస్తామని చిరు వ్యాపారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘం గౌరవ సలహాదారులు బషీర్ భాయ్, అధ్యక్షులు రసూల్, బాజాన్, బాగ్దాద్, అబ్బు, మదర్సా, వెంకన్న, పాషా, విజయ్, నాగేశ్వరరావు, రాము, జ్యోతి, సుజాత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవలో భాగస్వాములు కావాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉన్న కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవపథకం మూడు యూనిట్లు సంయుక్తంగా సోమవారం నిర్వహించిన స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక కేంద్రంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల తొలగింపు, పరిసరాల పరిశుభ్రత వంటి పనులను ఎన్ఎస్ఎస్ వాలంటర్లు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. చందా అప్పారావు ప్రారంభించారు. స్వచ్ఛతహీ సేవ కార్యక్రమాన్ని ఉద్దేశించి అగ్నిమాపక కేంద్ర అధికారి సి. హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని, ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం తగ్గిస్తే కాలుష్యాన్ని నియంత్రిచ వచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.ఎన్.నిర్మల కుమారి, వి.వెంకటేశ్వర రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, అధ్యాపకులు సైదులు, రాజు, శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగురాలు దుర్గాభవాని పూర్తి సంరక్షణ ప్రభుత్వమే చూడాలి

## – నర్సింహ

భువనగిరి, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని చందుపట్ల గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలు దుర్గ భవాని భధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే చూడాలని వివిచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ అన్నారు.ఈ సందర్భంగా



సోమవారం ప్రజావాణీ కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగేకు వికలాంగుల పోరాట సమితి ఆద్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మాటలాడుతు దుర్గా భవాని మానసిక వికలాంగురాలు కావడంతో ఇటివల ఆమేపైన జరిగిన లైంగిరదాడిని గుర్తింలేక పోతుందని అన్నారు.దుర్గా భవాని తల్లిదండ్రులు దినసరి కూలీలు అని దుర్గాభవానిని ఇంటి దగ్గరే ఉంచి పనులకు పోతుంటారని,ఆదే గ్రామానికి చెందిన యువకుడు ఆమేపైన ఆత్యాచారం చేసాదని, అతనిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.దుర్గాభవాని ప్రస్తుతం సఖీ కేంద్రంలో రక్షణ పొందుతుందని,ఆమెను స్టేట్ హోంనకు తరలించి పూర్తి భాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో పోరాట సమితి నాయకులు మచ ఉపేందర్,సింగారం రమేష్,కరుణాకర్,బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేశ్ పాల్గోన్నారు.

# “ఆంగ్ల భాష”పైన శిక్షణ కార్యక్రమం




కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల స్థాయి ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు ఆంగ్లం భాష పై పట్టు సాధించడానికి బోధన మెలకువలు భాషా పరిజ్ఞానం మెరుగుపడటానికి సూర్యాపేట జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా జాలి ఫ్యూచర్స్ ఇన్ ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమాన్ని కోదాడ డివిజన్ స్థాయి విద్యాధికారి సలీం షరీఫ్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు సోమవారప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, దృష్టి పెట్టి, ప్రాథమిక స్థాయి నుండి ఆంగ్ల భాష బోధన సామర్థ్యాలు మెలుకువలు పూర్తిస్థాయిలో సాధించడానికి సూర్యాపేట జిల్లా యందు ప్రత్యేకంగా ఇంగ్లీష్ పొనీటిక్స్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ డెవలప్మెంట్, కార్యక్రమాన్ని, ప్రత్యేకంగా రూపొందించిన ప్రింటెడ్ మెటీరియల్ తో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ తెలిపారు. శిక్షణలో నేర్పిన మేలుకువలను స్కిల్స్‌ను పాఠశాల స్థాయిలో అమలు చేయడంలో ఉపాధ్యాయులు అంకితభావంతో బోధన చేపట్టాలన్నారు. మొత్తం శిక్షణా కార్యక్రమం 8 రోజులపాటు నాలుగు స్పెల్స్ గా ప్రతిస్పెల్లు రెండు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్‌లో రెండవ స్పెల్ శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి.మార్కండేయ, ట్రైనర్ యోగిత, సుజాత శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి, ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు

## కాంగ్రెస్ నాయకులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత విమర్శలు చేస్తుందన్నారు. యాదగిరిగుట్ట కాంగ్రెస్ నాయకులు కానుగు బాలరాజ్, భరత్ గౌడ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై విమర్శలు చేయడం మాజీ ఎమ్మెల్యే సునీతకు తగదన్నారు. ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడన్నారు. యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజీ రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం బీర్ల ఐలయ్య కృషే అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తుంది కూడా ఎమ్మెల్యే ఐలయ్య అన్నారు. గండమళ్ల చెరువును ఎమ్మెల్యే ఐలయ్య పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి



భువనగిరి ఎంపీ ఉన్న సమయంలో కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి పనులు చేసాడన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్లు కల్లెపల్లి శ్రీశైలం, పుష్పాల నర్సింహులు, మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశ్ యాదవ్,కాంగ్రెస్ నేతలు ఎరుకుల హేమేందర్ గౌడ్, బందారపు భిక్షపతి, గుండ్లపల్లి శ్రీరాములు, గౌళీకార్ రాజేష్, సుదుగు జీవన్ రెడ్డి, బాల్ రెడ్డి, బొజ్జ సాంబేష్, బిట్టు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ విభాగాల నుండి 28,62,176 ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.

# రేషన్ దుకాణాలలో జనవరి నుంచి సన్నబియ్యం

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి, మేజర్ న్యూస్ : రేషన్ షాపులలో జనవరి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపినారు. సోమవారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. గత ప్రభుత్వం ఒక లక్ష రూపాయల లోను మాత్రమే నాలుగు దపాలుగా మాఫీ చేయడం జరిగింది. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రూపాయల లోను మాఫీ చేయడం జరిగింది. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుక తిన్నదని ఆరోపించినారు. నేను స్థానిక అభ్యర్థిని కాబట్టి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేటందుకు నా సహాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. తుంగతుర్తి నుండి రావులపల్లి ఎక్స్ రోడ్డు వరకు డబల్ రోడ్డు వేయించడం జరుగుతుందని, అదేవిధంగా తిమ్మాపురం కోమటిపల్లి కొమ్మాల సంగం నూతనకల్లు వరకు 18 కిలోమీటర్ల పొడవునా రోడ్డు వేయించేందుకు 32 కోట్ల రూపాయలు శాంక్షన్ అయి ఉన్నవి అని తెలిపినారు. రుద్రమ చెరువు రిజర్వాయర్ చేసి దాదాపు 3000 ఎకరాలకు నీరు అందించనున్నట్లు తెలిపినారు. కార్యక్రమంలో తహసిల్దార్ పి.దయానందం డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, సిఐడి శ్రీను నాయక్, తహసిల్దార్ సిబ్బంది, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్యం గొప్పది... నిర్లక్ష్యం పెద్దది

## - చిట్టడవులా తలపిస్తున్న డబల్ బెడ్ రూమ్‌లు

## - తక్కెళ్ళపాడులో 28 ఇళ్లు మంజూరు





శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పేదల సొంతింటి కలను సహకారం చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో గ్రహణం పట్టింది. అధికారులకు నిర్లక్ష్యం పేద ప్రజలకు శాపంగా మారింది. ఏప్పటికైనా ఇళ్లు ఇవ్వకపోతారా ? అని లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ నిర్మాణం మొదటి దశలో భాగంగా శాలిగౌరారం మండలం తక్కెళ్ళ పహాడ్ గ్రామానికి 28 ఇళ్లు మంజూరయ్యాయి. 95 శాతం పనులు పూర్తియ్యాయి. మిగిలిన పనులు పూర్తి కాకపోవడంతో ఇళ్ల చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి చిట్టడవులా తలపిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డంగా మారుతు న్నాయి. ఉభయ జిల్లాలో చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. పేదోడి సొంతింటి కలపై పెట్టుకున్న ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించి, ఆలేరు మార్కెట్ యార్డ్ అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రైతుల సమస్యలను పరిష్కరించి ఆలేరు మార్కెట్ యార్డ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆలేరు మార్కెట్ యార్డ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతానని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతుల సమస్యలను పరిష్కరించి రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తామని అన్నారు. తన నియామకానికి సహకరించిన, తన పదవి స్వీకారోత్సవానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, నాయకులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పట్టు నాయక్, కూర్చుల జహంగీర్, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, నాయకులు వినోద్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జంగయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలి కాలనీలో మృతి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు బండారు జంగయ్య కుటుంబాన్ని సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. జంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. జంగయ్య కుటుంబానికి అండగా ఉండనున్నట్లు తెలిపారు. పద్మశాలీలు కలిసి జంగయ్య కుటుంబానికి 24 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, వంగాల సత్యనారాయణ, పైళ్ల సోమిరెడ్డి, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం బిక్షపతి, పోచం కన్నయ్య, గుండు ప్రసాద్, జిల్లా రవీందర్, వంగరి రాములు, వేముల నర్సయ్య, వంగరి యాదగిరి, పెండెం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

## నూతన చట్టాల ప్రతులు దగ్ధం




మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్త చట్టాల ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికుల సంఘాలు ఏర్పాటు చేసుకుంటారని అలా కాకుండా కొత్త చట్టం తీసుకొచ్చి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పనికి తగ్గ వేతనం పొందే విధంగా కార్మికులు పోరాటం చేస్తారని, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకొచ్చారని ఆరోపించారు. కార్మికులకు నష్టం కలిగే నాలుగు కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సిఐటియు నాయకులు మంద రాజు, గోవర్ధన్ రెడ్డి, సోములు, క్రాంతి, సతీష్, గౌస్, అజిమ్, వెంకన్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటేడ్ రిసోర్స్ పార్క్‌లో "స్వచ్ఛత–హి–సేవ"



భువనగిరి మేజర్‌న్యూస్ : మున్సిపాల్ కమీషనర్ ఆదేశానుసారం స్వచ్ఛభారత్ లోని "స్వచ్ఛత–హి–సేవ" కార్యక్రమములో భాగంగా భువనగిరి పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ రిసోర్స్ పార్క్‌లో శుభ్రం చేయడం జరిగినది. ఈ సందర్భంగా అక్కడ పరిసరాలలోని చెత్తా చెదారంను శుభ్రం చేసి మొక్కలను నాటినారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ శానిటరీ ఇన్సెపెక్టర్ ప్రసాద్ రావు, హెల్త్ అసిస్టెంట్ రజీత, సిబ్బంది పాల్గోన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగరాలి

## బీఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజారావు



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలో స్థానిక అంబేద్కర్ భవన్లో కార్యకర్తలను ఉద్దేశించి డాక్టర్ రాజారావు మాట్లాడుతూ ఈ ఏడాది చివర్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచే సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకునే దిశగా బీఎస్పీ వివిధ పదవుల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు గ్రామస్థాయిలో బహుజన సమాజ్ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మహాపురుషుల అంబేద్కర్ జ్యోతిరావు పూలే పెరియర్ రామస్వామి నారాయణ గురు వు ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాజ్యాధికారం బహుజన సమాజ్ పార్టీ స్థాపించి ప్రజల్ని చైతన్యవంతం చేసి ఆంధ్రప్రదేశ్ నాలుగు సార్లు బహుజనుల రాజ్యాధికారం సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని హామీలు ఇచ్చి రైతు భరోసా రెండు పంటలకు కలిసి 15వేల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 ఇందిరమ్మ ఇండ్ల లకు 5 లక్షల రూపాయలు కొత్త రేషన్ కార్డుల ఊసే లేదు రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు అని చెప్పి ఆరాకూర మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు ఎన్నికల్లో అమలు కాని హామీలను మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న ఇచ్చినటువంటి హామీలను ఒక్కటి కూడా అమలు చేయకుండా గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ అవలంబిస్తున్న విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని గెలిపించే విధంగా కార్యకర్త లు ప్రజల వద్దకు ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ మోసం చేసి గద్దెనెక్కిన విధానాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఈ రానున్న మూడు నెలలు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మీడియా సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజారావు నాయకులకు కార్యకర్తలకు సూచన చేశారు పార్టీ బలోపేతం కోసం పనిచేయని వివిధ హెూదాల్లో ఉన్న తొలగిస్తామన్నారు. ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త బహుజన సమాజ్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలను నియమించి ప్రతి గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలన్నారు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భోజన సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా రాజ్యాధికారం దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పోషకాహార లోపం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది

## డాక్టర్ తరుణ్ వెల్లడి



నాంపల్లి, మేజర్‌న్యూస్ : పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషణ మాసం పురస్కరించుకొని నాంపల్లి మండలంలోని మోడల్ స్కూల్లో సోమవారం ప్రత్యేక క్యాంపు నిర్వహించినట్లు మండల డాక్టర్ తరుణ్ వెల్లడించారు. కిశోర బాలికలకు హిమో గ్లోబిన్ టెస్టులు నిర్వహించి తగు సూచనలు చేశారు బాలికలు ముఖ్యంగా పోషకా హారం కలిగిన ఆకుకూరలు పండ్లు సి విటమిన్ కలిగిన జామ ఉసిరి ఎక్కువగా తీసుకోవాలని ఐరన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ అధ్యాపకులు సూపర్వైజర్ విజయలక్ష్మి, ఎంఐహెచ్ పి.కళ్యాణి ఆశా వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ శాసనసభ్యులు గౌరవనీయులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశానుసారం రామడుగు రేషన్ డీలర్ సహకారంతో ఆదివారం కుపాష్‌పల్లి గ్రామంలో అభయ హస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్‌ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు పరుస్తూ అర్హులైన లబ్ధిదారులకు పత్రాలని అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్ల బాలు మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలుపరుస్తూ ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించడమే ధ్యేయంగా ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, సంఘాల గ్రూపులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

### పోతేపాక సాంబాయ్య




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : విదేశీ గడ్డపై రాజ్యాంగం, రిజర్వేషన్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి నిరసన. ఇటీవల అమెరికా పర్యటనలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడిన రాజ్యాంగం, రిజర్వేషన్లపై వ్యతిరేక వ్యాఖ్యలను ఖండిస్తూ బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డి.ఇ.ఓ. ఆఫీసు ఎదురుగా అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగిలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత ముత్యాలు రావ్, బిజెపి రాష్ట్ర నాయకులు పోతెపాక సాంబయ్య లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. రాహుల్ గాంధీ పలుమార్లు విదేశీ గడ్డపైన దేశ విద్రోహ విద్వేష పూరిత వ్యాఖ్యలు చేస్తూ, రాజ్యాంగం పట్ల రిజర్వేషన్ల పట్ల భారతదేశ సౌర భామ అధికారం పరువు ప్రతిష్ట భంగం కలిగే విధంగా వ్యాఖ్యానం చేయడం సూచనీయమని అన్నారు. ఓసారి భారతమాతపై వ్యంగ్యంగా మాట్లాడటం, పాకిస్తాన్ చైనా బార్బర్‌లో భారత సైన్యం శక్తిసామర్థ్యాలను కించపరుస్తూ విమర్శలు చేయడం, దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రిజర్వేషన్లు తొలగిస్తారని అసత్య ప్రచారం చేయడం విడ్డూరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెళ్ళి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు మాస శ్రీను, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చింత శివరామకృష్ణ, కొమ్ము రాందాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెళ్ళ కాశమ్మ, మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నర్సింహ, పట్టణ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బీపంగి చంటి, బిజెపి నాయకులు పెరిక నరసింహ, దూడ శ్రీనివాసరెడ్డి, బోగోజు సైదాచారి, శాంతి స్వరూప్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు తార, సుధారాణి, నీరజ, భవాని, యువమోర్చ నాయకులు సాయి, దొండ ముఖేష్, వేముల పవన్, సోమ రాజు, గండూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తి దారులును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### గంజి మురళి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తిదారుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని నల్గొండ జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ గంజి మురళీధర్ అన్నారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ చేతి వృత్తుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించి ఇప్పుడున్న ఫెడరేషన్లు కార్పొరేషన్లకు చైర్మన్లు నియమించి వృత్తి రక్షణ సంక్షేమం కోసం కావలసిన బడ్జెట్ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ లక్షలాదిమంది చేతివృత్తులపై ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. వృత్తుల సంక్షేమం కోసం తగిన విధంగా నిధులు కేటాయించకపోవడం వల్ల వృత్తులన్నీ కునారిలే పరిస్థితి వస్తుందని ప్రధానమైన వృత్తులు రాష్ట్ర ప్రభుత్వానికి స్థూల ఆదాయంలో తమ వాటాను సమకూరుస్తున్నప్పటికీ దానికి అనుగుణంగా ప్రభుత్వం నిధులు కేటాయించట్లేదని అన్నారు గొర్రెల మేకల పెంపకం దారులకు కనీసం నట్టల మందులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వ ఉందని అదేవిధంగా చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ వారు తయారు చేసిన బట్టలను కొనుగోలు చేయకపోవడంతో పనులు లేక రోడ్డున పడుతున్నారని, కల్లుగీత కార్మికులు కల్లుగీస్తూ చెట్లపై నుండి పడి మరణించడంతో వారి కుటుంబాలు దిక్కులేని స్థితిలో ఉంటున్నాయని రజక వృత్తిదారులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతుందని ఇతర చిన్న చిన్న వృత్తులు చేతివృత్తులనే నమ్ముకొని జీవిస్తున్నటువంటి అనేక వృత్తుల సంక్షేమం అభివృద్ధిలోకి రావాలంటే తక్షణమే ఆ వృత్తుల వారీగా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి నిధులు కేటాయించి ఖర్చు చేసి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో చేత వృత్తి సంఘాల సమన్వయ కమిటీజిల్లా నాయకులు శంకరయ్య చెరుకు పెద్దలు, సాగర్ల మల్లేష్, మారయ్య, కృష్ణమాచారి, యాదగిరి, సైదాచారి పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ పోరాటం వలనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతుంది

### ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సిపిఎం పోరాటాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. తిరుగండ్లపల్లి తమ్మడపల్లి గ్రామ శాఖ ఆరవ మహాసభలు తిరుగండ్లపల్లి గ్రామంలో నీలకంఠం రాములు అధ్యక్షతన జరిగినవి. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పాలకులు ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని అన్నారు. రైతులు కూలీలు సమస్యలు పరిష్కారం కావడంలేదని తెలిపారు. ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కారం చేయడం లేదని తెలిపారు. శివన్నగూడెం లక్ష్మణమ్మాపురం రిజర్వాయర్లకు డిపిఆర్ ఆమోదించకపోవడం అన్యాయమన్నారు ప్రభుత్వం వెంటనే డిపిఆర్‌ను ఆమోదించి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసే ప్రభుత్వాలు మెడలు వంచుతారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు నెలకి 2,500 మరియు ఇతర పథకాల సంగతి ఏమిటని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని అన్నారు రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మద్యం మత్తుపదార్థాలు వేరులే పారుతున్నాయని మునుగోడు నియోజకవర్గంలోగా జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు ఊసే లేదని సంక్షేమ పథకాలు వెంటనే ప్రారంభించాలనే డిమాండ్ చేశారు. రైతుల రుణమాఫీ ఇంకా అనేకమందికి కాలేదని రుణమాఫీ చేయాలన్నారు. ధరణి రద్దు చేసిన తర్వాత ఒక్క భూమి సమస్య పరిష్కారం కాలేదని అనేక రసువులు లోటుపాట్లతో రైతాంగం దిక్కుతోచనే పరిస్థితిలో ఉన్నారని అన్నారు వెంటనే భూ సమస్యలను పరిష్కారం చేయుటకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాసభల ప్రారంభ సందర్భంగా సిపిఎం జెండాను చల్ల ముత్యాలు ఆవిష్కరించారు. నీలకంఠం సత్తెమ్మ, స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ శాఖ మహాసభలలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీలకంఠ రాములు, కొట్టం యాదయ్య, మహిళా సత్తయ్య, చెల్లం ముత్యాలు, దామెర లక్ష్మి, గడగోటి వెంకటేష్, కాగు వెంకటయ్య, నీలకంఠం లక్ష్మమ్మ, ఎల్లయ్య, నీలకంఠ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్‌లను నిర్మూలించి అభివృద్ధికి సహకరించండి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : బెల్ట్ షాప్‌లను నిర్మూలించి అభివృద్ధికి సహకరించండి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు గ్రామ ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మరాదని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధించాలనేదే ఎమ్మెల్యే లక్ష్యమని తెలిపారు. గ్రామంలో స్వచ్ఛందంగా బెల్ట్ షాపులు మూసివేయాలని బెల్ట్ షాప్ నిర్వాహకులను కోరారు.గ్రామంలో పూర్తిగా మద్యం అమ్మకాలను నిషేధించి అందరికీ ఆదర్శంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.బెల్ట్ షాపు లను నిర్మూలించి గ్రామాలకు ఎంఎల్ఏ 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. అందుకు ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, మునుగోడు మాజీ ఎంపీపీ పోలగొని సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, అంజయ్య, స్వామి, శ్రీను, యాదగిరి, సుధాకర్ రెడ్డి, సైదులు, పాండు, రామలింగయ్య, యాదగిరి తది తరులు పాల్గొన్నారు.

# మరోసారి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా మల్లగారి శ్రీనివాస్

బీబీనగర్,మేజర్,న్యూస్ః ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు 2024-26 రెండు సంవత్సరాల కాలం కోసం ఆదివారం యాదాద్రి సురేంద్రపురిలోని వాసవి సత్రంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు అగిర్ వెంకటేష్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలోని నామినేషన్ కార్యక్రమంలో భాగంగా యాదాద్రిభువనగిరి జిల్లా వ్యాప్తంగా వైశ్య సోదరులు కలిసి జిల్లా అధ్యక్షునిగా మల్లగారి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇందుకు సంబంధించిన నియమక పత్రాన్ని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఎన్నికల పర్యవే క్షకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలా ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# జమిలీ ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

## యండి జహంగీర్ సీపీఎం జిల్లా కార్యదర్శి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : జమిలీ ఎన్నికల పేరుతో భారత ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువల్ని ధ్వంసం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం యత్నిస్తుందని, సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ అన్నారు. స్థానిక మత్స్యగిరి నర్సింహ స్వామి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రామన్నపేట టౌన్ సీపీఎం పట్టణ 17వ మహాసభకు, యండి జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఒకే దేశం –ఒకే ఎన్నిక పేరుతో ప్రజలను గందరగోళ పరిచే కుట్ర చేస్తుందని. ఆయన అన్నారు. భారత దేశం అనేక విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఉన్నదని ఆ రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితుల రీత్యా ఎన్నికలు జరుగుతాయాని మధ్యలో ప్రభుత్వాలు రద్దవుతాయి ఉప ఎన్నికలు వస్తుంటాయి కానీ ప్రభుత్వ అనాలోచిత చర్యతో ప్రజాస్వామిక విలువలు ధ్వంసం అవుతాయనని. ఆయన అన్నారు. ఆర్.ఎస్.ఎస్ వ్యక్తిగత ఏజండాను దేశం మీద రుద్దే ప్రయత్నం చేస్తుందని అధ్యక్ష తరహా పాలనను తీసుకొచ్చేందుకు యత్నిస్తుందని జమిలీ ఎన్నికల కుట్రను దేశ ప్రజలు తిరస్కరించాలని, యండి జహంగీర్ అన్నారు. రామన్నపేట సీపీఎం పట్టణ మహాసభ సందర్బంగా సీనియర్ నాయకుడు పాల్వంచ శంకరయ్య ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం పట్టణ నూతన శాఖ కార్యదర్శిగా మునికుంట్ల లెనిన్,సహాయ కార్యదర్శగా కందుల హనుమంతుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గాదె నరేందర్,మండల కమిటీ సభ్యులు మామిడి వెంకట్ రెడ్డి, కందుల హనుమంతు,బావండ్లపల్లి బాలరాజు, నాయకులు గొరిగే సోములు, పాల్వంచ జగతయ్య, ఆముద ఆంజనేయులు, పాల్వంచ లక్ష్మీ, బావాండ్లపల్లి సత్యం, లలిత, రూపవతి, గంజి అశోక్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగత ముఠా గుట్టురట్టు



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని రాత్రి సమయంలో ఎలక్ట్రికల్ పోల్స్‌నుండి అల్యూమినియం, విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్ల నుండి రాగి తీగల చోరీకి పాల్పడుతున్న ఎనిమిది మంది సభ్యుల అంతరాష్ట్ర ముఠాను బొమ్మలరామారం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడిన అంతరాష్ట్ర ముఠా సభ్యులు బిక్రం కుమార్ సింగ్, మహేందర్‌రా, రాంకుమార్, సింగ్ , గోవింద్ మండల్, శ్రావణ్ మహేతో,ప్రదీప్ కుమార్ మిశ్రా, రాజ్‌కుమార్ రాయ్ అనే ఎనిమిది మంది ముఠా సభ్యులుగా ఏర్పడి దొంగ తనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. గతంలో 46 దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందుతులనుండి 2 లక్షల73వేల నగదు, ఎర్టిగా కారు, ఆటో ట్రాలి, నగదు, మారుతీ ఎక్సెల్ వాహనం, 200 కిలోల రాగితీగ,8 మొబైల్స్ మొత్తం 35 లక్షల రూపాయలుగా ఉంటుందని భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర మీడియా సమావేశంలో తెలియజేశారు. అంతరాష్ట్ర దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న స్థానిక ఎస్ఐ శ్రీశైలం, హెడ్ కానిస్టేబుల్ రాజు, మహబూబ్‌లను డీసీపీ అభినందించారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు అధికారంగా నిర్వహించాలి

## పైళ్ళ ఆశయ్య రాష్ట్ర రజక వృత్తిదారుల కార్యదర్శి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శిలు అధికారికంగా గ్రామపంచాయతీలో జయంతి వేడుకలు జరపాలని, రాష్ట్రంలోని కోటి ఉమెన్స్ మెడికల్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరుగా నామికరణం చేస్తానని వారి కుటుంబంలో ఒకరికి మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా అవకాశం ఇస్తానని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంపై రాష్ట్ర రజక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రజకుల తరపున వారికి పైళ్ళ ఆశయ్య కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో ఐలమ్మ చరిత్రను పాఠ్యంగా చేర్చాలని, ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా నాయకులు జిల్లా కన్వీనర్ బొడ్డుపల్లి లింగయ్య, మండల రజక సంఘం అధ్యక్షులు కొండూరు శంకర్, బొడ్డుపల్లి వెంకటేష్, నడిగోటి రమేష్, పట్టణ రజకులు దామెర నరసింహ, పొట్లచెర్వు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట పట్టణ సిపిఎం కార్యదర్శిగా మునికుంట్ల లెనిన్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణ సిపిఎం కార్యదర్శిగా మునికుంట్ల లెనిన్‌ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమ్యూనిస్ట్ పార్టీ కుటుంబంలో పుట్టి చిన్న నాటి నుండి తన తండ్రి మునికుంట్ల ఎల్లయ్య చూపిన ప్రజల పక్షణా ఉన్న ఎర్ర బాటలో నడుస్తూ, లెనిన్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షులుగా, జిల్లా జాయింట్ సెక్రటరీగా కల్లు గీత కార్మిక సంఘం మండల కోశాధికారిగా, రామన్నపేట సిపిఎం శాఖ సభ్యునిగా, మునికుంట్ల లెనిన్ పనిచేశారు. నేపథ్యంలో నేడు రామన్నపేట సిపిఎం పట్టణ కారదర్శిగా తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా నన్ను ఏనుకోవడంతోతన పై భాధ్యత పెరిగిందని ఈ బాధ్యతతో సిపిఎం పట్టణ కమిటీ బలోపేతానికి రామన్నపేట పట్టణంలో ఉన్న ప్రజా సమస్యలను వెలికి తీసి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాన లెనిన్ అన్నారు.

# నూతన విద్యా విధానం–2020ను విరమించుకోవాలి

## – లావుడియా రాజు




భువనగిరి, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేయదలచుకున్న నూతన విద్యా విధానం–2020 వెంటనే వివరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో పాల్గోన్ని మాటలాడుతు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్ద చిన్నాబిన్నం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ ఆద్యక్షతన సమావేశం నిర్వహించారు.అనంతరం రాజు మాటలాడుతు రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని ఆరోపించారు.విద్యార్ధులకు సంబందించిన స్కాలఃషీప్‌లను, ఫీజు రియంబర్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యను నిర్విర్యం చేసినదని,దాని బాటలోనే కాంగ్రేస్ ప్రభుత్వం నడుస్తున్నదని తెల్పారు.పేద విద్యార్ధుల చదువులు ఆటకెక్కిన్నట్టు కలదని తెల్పారు.కాంగ్రేస్ ప్రభుత్వం గత 9 నెలల పరిపాలనలో చదువుపై ఏలాంటి సమీక్షలు నిర్వహించలేకపోవడం ధారుణం అని తెల్పారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యా విధానంను కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెల్పారు.అందుకే తెలంగాణ లో విద్య ప్రైవేట్ పరం కాన్నుదని తెల్పారు.ప్రభుత్వ వసతి గృహలలో వసతులు లేక విద్యార్ధులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెల్పారు.ధరలు రోజు రోజు పెరుగుతన్న సందర్బంగా విద్యార్ధులకు అందిస్తున్న కాస్మోటిక్ చార్జీల ధరలు కూడ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.పుడ్ పాయిజన్,ఎలుకలు దాడులు,విష జ్వారాలు వంటి వాటితో సతమతమైతున్నారని తెల్పారు.ఒక్కొక్క గెరుకులంలో 640 మంది విద్యార్ధులు అద్దె భవనాలలో ఉంటున్నారని,కాని వారికి కేవలం 10నుండి 20 బాత్‌రూంలు మాత్రమే కలవని తెల్పారు.స్వంత భవనాలను నిర్మించాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బదిలిలు జరగటంతో కలీలు ఏర్పాడినాయని,వెంటనే గెస్ట్ లెక్చరర్స్‌ను నియమించాలని కోరారు.గత 6 సంవత్సరాల నుండి సుమారుగా 8,254 కోట్ల పెండింగ్ స్కాలర్‌షీప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా సహయ కార్యదర్శి ఈర్ల రాహుల్,జిల్లా కమీటి సభ్యులు జగన్,నాగరాజు,కార్తీక్,భవాని,శంకర్ తదితరులు పాల్గోన్నారు.

# అంబెద్కర్ కుడి చెయ్యిని విరగొట్టిన దుండగులను అరెస్టు చేయాలి

## – బర్రె జహంగీర్



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ఃభారద రాజ్యాంగ నిర్మాత డా॥బిఆర్ అంబెద్కర్ కుడి చెయ్యిని విరగొట్టిన దుండగులను వెంటనే ఆరెస్టు చేయాలని ,కఠినంగా శిక్షించాలని కోరుతు దళిత సంఘాల ఆద్వర్యంలో డీసీపీని కలిసి వినతి పత్రంను ఇచ్చిన భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్.ఈ సందర్బంగా మాటలాడుతు ఈనెల 21న భూధాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామములో అంబెద్కర్ కుడి చెయ్యిని కొంత మంది దుండగులు ధ్వంసం చేసారని,రోజు రోజుకు దేశంలో దళితుల పట్ల వివక్ష పెరుగుతుందని,జాతీయ నాయకుల పట్ల కుల గజ్జితో ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, యరల ఇలాంటివి జరగకుండ దుండగుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో బట్టు రామచంద్రయ్య,సిరపంగ శివలింగం, ఇటుకల దేవేందర్ ,కొల్లూరి హరీష్,కర్తల శ్రీనివాస్,నాగారం శంకర్, దుబ్బ రామకృష్ణ,సోమరపు శంకర్,వంగురి స్వామి,పురుమల్ల అమరెందర్,శాపక బిక్షపతి, సిర్పంగి మహేష్,ఏర్పుల రమేష్,కొండమడుగు స్వామి పాల్గోన్నారు.

## 3, 4, 16, 17 వార్డులలో

# పూల మొక్కలను పంపిణీ చేసిన చైర్మన్ పోతంశెట్టి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన వన మహోత్సవంలో భాగంగా భువనగిరి పట్టణంలోని 3,4,16,17 వార్డులలోని ప్రతి ఇంటికి పూలమొక్కలను, పండ్ల మొక్కలను భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు చేతుల మీదగా అందజేసారు.ఈ సందర్బంగా మాటలాడుతు ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేయడం జరుగుతందని,ప్రతి ఒక్కరు భాధ్యతయుతంగా వాటిని నాటి సంరక్షించాల్సిన భాధ్యత కలదని తెల్పారు.అందరు పర్యావరణ పరిరక్షణకు నడుంబిగిద్దాం అని తెల్పారు.ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు కడారి ఉమాదేవి వినోద్ కుమార్,నాయిని అరుణ పూర్ణచందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వం

## ఎమ్మెల్యే మందుల సామేల్





మోత్కూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నేటి వరకు ఐదు కోట్ల 28 లక్షల 61 వేల 258 రూపాయల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేసినట్లు, సీఎం రిలీఫ్ ఫండ్ కింద సుమారు 98 లక్షలు, 10 వేల మందికి ఎల్‌ఓసి అందజేసినట్లు తెలిపారు. త్వరిత గతిన మంజూరు అయ్యేందుకు తను సొంతంగా జీతం ఇస్తూ ఒక వ్యక్తిని నియమించినట్లు తెలిపారు. నేడు 5 మండలాలకు కలిపి 154 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి త్వరలో 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వ ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. 45 కోట్ల 78 లక్షల 36 వేల రైతుల రుణమాఫీ జరిగిందని, సాంకేతిక కారణాలతో ఇంకా రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే రుణమాఫీ అవుతుందని అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు మల్టీపర్పస్ కార్డులను ప్రభుత్వం అందచేయనున్నట్లు తెలిపారు. జనవరి నుంచి సన్న బియ్యం అందచేయనున్నట్లు, ఆలస్యం జరిగినా ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా అమలవుతాయన్నారు. గత పాలకులు దోచుకుని దాచుకొని వెళ్లిపోయారని, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7 లక్షల కోట్ల అప్పు చేశారని ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. పదవులు శాశ్వతం కాదని మర్యాద, పేరు ప్రతిష్టలు శాశ్వతం అని అన్నారు. తనకు చందాలు, దానాలు ఇచ్చి గెలిపించారని, వారికి రుణపడి ఉంటానని ప్రజల సంక్షేమానికి, సేవకు పాటుపడనున్నట్లు తెలిపారు. ఎవరికీ ఎప్పుడు ఆపద కలిగిన తమను సంప్రదించాలని కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయ, వైద్య సిబ్బంది సకాలంలో వస్తు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబులుతున్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని తాసిల్దార్‌కు వినతి

నడిగూడెం, మేజర్ న్యూస్: ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న కబ్జాదారుల నుండి భూమిని కాపాడాలని తాసిల్దార్‌కు వినతిప్రతం సమర్పించారు. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన మెక్కశ్రీను మెక్కు నరసింహారావు మెక్క వీరభద్రంలు గ్రామంలోని సర్వేనెంబర్ 311లో గల సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని గ్రామానికి చెందిన రైతులు సోమవారం తాసిల్దార్ సరితకు వినతిప్రతం అందజేశారు ప్రభుత్వ భూమిని వారి కబ్జా నుండి కాపాడి గ్రామంలో గల పేద దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరారు.

# ప్రజావాణి పిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



ప్రజావాణి పిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులన్నింటిని వారంలోపు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో మండల, గ్రామ స్థాయిలో సైతం తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కాగా సోమవారం (58) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రభుత్వ ఆస్పత్రి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

## గర్భిణీ మహిళలకి ఎలాంటి ఇబ్బంది కలగకూడదు : లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సోమవారం ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు, బత్తుల లక్ష్మారెడ్డి పేషెంట్స్‌తో మాట్లాడారు. అనంతరం సిబ్బందిని కలిసి ఉదయాన్నే ఓపి ఉండటం వలన పేసెంట్స్ దూరప్రాంతాల నుంచి వచ్చి వైట్ చేస్తుంటారు. కావున సిబ్బంది సమయ పాలన పాటించాలి 10 గంటల వరకు ప్రతిఒక్కరూ అందుబాటులో ఉంటూ వారికి త్వరగా వైద్యం అందేలా చూడాలి అని అన్నారు. ముఖ్యంగా హాస్పిటల్స్‌కి వచ్చిన గర్భిణీ మహిళలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలి వారిని ఎక్కువ సమయం వెయిటింగ్ చేయించకూడదు అని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన పందమోని బాలమల్లేష్,చింతల నర్సిరెడ్డి ఇటీవల మృతి చెందారు.శనివారం కుటుంబ సభ్యులు వారి దశదిన కర్మ నిర్వహించగా శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో 50 కేజీల చొప్పున బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా మాతృ సేవా సమితి అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్ మాట్లాడుతూ ఇద్దరు కూడా అతి చిన్న వయస్సులో మరణించడం బాధాకరమని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు శ్రీ మాతృ సేవా సమితి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి,జంగయ్య,అనిల్,టంగుటూరి గణేష్, శివకాశి, విశ్వనాథ్, జిల్కపల్లి అశోక్,నకిర్త శ్రీనివాస్,అరిగె లింగం,శ్రీరామ్ భాస్కర్, భాస్కర్, శ్రీరాములు, ఎల్లేష్ గౌడ్,ఉప్పల వెంకటేష్, స్వామి, సురేందర్, వెంకటేష్, చిలుగు రాజు విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

## నెల్లికంటి సత్యం




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ హామీని షరతులు లేకుండా ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం ఆయన సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు.ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలుగా రుణమాఫీ చేసినప్పటికీ అనేకమంది రైతులకు రుణమాఫీ కాలేదని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షరతులు లేకుండా రూపాయలు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయము అందలేదని వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని వెంటనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించి పాలనను గాడిలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, బూడిద సురేష్, ఆకుల రఘుమయ్య, బుర్ర శేఖర్, వెంకటయ్య, కొండ్రెడ్డి గిరి, యాదయ్య పాల్గొన్నారు.

# మంత్రి ప్రభాకర్ గౌడ్‌కి వినతి

## సర్దార్ సర్వాయి పాపన్న, గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గౌడ కులస్తులకు నియోజకవర్గానికి 100 కాటమయ్య మోకుల చొప్పున ఇస్తున్నది అట్టి మోకులను 100 నుంచి 200 పెంచాలని, రాష్ట్ర మంత్రి పోన్నంం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సత్తన్న గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సారయ్య గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల), వివిధ జిల్లా అధ్యక్షులు గౌడ సంఘం సోదరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డితోనే గ్రామాలభివృద్ధి

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు

### - కాంగ్రెస్ నాయకులతో కలిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డితోనే అన్నీ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. సోమవారం మండలంలోని పులిపలుపుల ఎక్స్ రోడ్డు నుండి బీరెల్లిగూడెం వరకు 1.6 కిలోమీటర్లు మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేయించిన ఒక కోటి నలబై లక్షల రూపాయల బీ.టీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని, వచ్చే 5 సంవత్సరాలలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దోటి నారాయణ, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, సీనియర్ నాయకులు నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి రఫీక్, దుబ్బ భాస్కర్, ఎంపల్ల నరసింహ, అయితగోని అశోక్, దాసరి సత్యనారాయణ, దోటి వెంకటేశ్వర్లు, పందుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎంపల్ల రాజమల్లు, ఎంపల్ల సత్యనారాయణ, దోటి పరమేష్, దోటి శ్రీశైలం, ఎంపల్ల శేఖర్, దాసరి మహారాజ్, దోటి తిరుమలేష్, ఎంపల్ల లింగస్వామి, మునుగోటి యాదగిరి, జనగాం రాము తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యం

### బిజెపి జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామ గ్రామాన బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం అని బిజెపి జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్ గౌడ్ అన్నారు.సోమవారం మండలంలోని ఊకోండి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి పార్టీలో స్వచ్ఛందంగా పార్టీలో సభ్యత్వం నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి భీమగోని చంద్రమోహన్, 142,143 బూత్ అధ్యక్షులు బోయపెల్లి రవి, కట్లకుంట్ల భార్గవ్, వార్డు మెంబర్ కట్లకుంట్ల మల్లేష్, కార్యకర్తలు బోయపల్లి రాజు, కట్లకుంట్ల అశోక్, సిద్ధగోని మధు, బింగి యాదయ్య, చందపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్‌కు వినతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎస్‌బిఐ బ్యాంకు ఎటిఎం గత 6 రోజులుగా పనిచేయకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నా ఎటిఎంకు మరమత్తులు చేయకపోవడంతో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో వెల్లంకి గ్రామ ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అవనగంటి నగేష్, వనం ఉపేందర్, స్వామి, లింగస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీలో గల లక్కారం 7,8 వార్డులలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం సోమవారం నిర్వహించారు.స్థానిక వాసులతో కలిసి బహిరంగ ప్రదేశాలలో చెత్త పరవేయడం చేయకూడదు. స్వచ్ఛ బండికి మాత్రమే వేయాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను కంపోస్ట్ చేసుకొని మొక్కలకు ఉపయోగించుకోవాలని కోరారు. వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి, స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్‌లో డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జాతీయ రహదారి పక్కన చెత్త వేస్తున్న దివిస్ కంపెనీ సిబ్బందిని పట్టుకొని వారికి దండ వేసి మరల ఇలా చెత్త వేయరాదని మర్యాదపూర్వకంగా సూచింగారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ హనుమప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేనుకుమార్, వార్డు ఆఫీసర్స్ మహబూబ్ అలీ, బిల్ కలెక్టర్స్ బుచ్చిరాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలకు వెంటనే నిధులు కేటాయించాలి

### - గంగాదేవి సైదులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని ఎస్.లింగోటం గ్రామంలో సిపిఎం 11 గ్రామ మహాసభ పల్చం దశరథ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ స్థానిక గ్రామ పంచాయతీలలో నిధులు లేక గ్రామపంచాయతీలు వెల వెల పోతావునని అన్నారు. గ్రామాలు వెనుకబాటుకు గురవుతున్నాయని తెలిపారు. ప్రజా ఉద్యమాలకు



దిక్సూచి సిపిఎం పార్టీ అని తెలిపారు. స్థానిక సమస్యలపై ఉద్యమించాలని కోరారు. గ్రామ మహాసభలో నూతన పార్టీ కార్యదర్శిగా పల్చం శంకరయ్య, సహాయ కార్యదర్శిగా బందెల ఈశ్వర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, పల్లె మధుకృష్ణ, బోయ యాదయ్య, సిపిఎం నాయకులు పున్న లక్ష్మయ్య, కోమటి గోవర్ధన్, దూసరి వెంకటేశం, జిల్లా బిక్షపతి, పల్చం వెంకటేశం, గంజి గణేష్, జిల్లా నరసింహ, ఉప్పు భద్రయ్య, పల్చం శంకరయ్య, బాతరాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల విద్యానగర్‌లో ఉన్న మల్లికార్జున విద్యా సంస్థ నందు విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను చైతన్య పరిచే ఉద్దేశంతో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - చౌటుప్పల్ శాఖ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - చౌటుప్పల్ శాఖ మేనేజర్ ఉజ్జినయ్య విద్యార్థులకు స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. చిత్రలేఖనం పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందించారు. మల్లికార్జున విద్యా సంస్థల కరస్పాండెంట్ మల్లా రెడ్డి, విద్యార్థులకు కర్తవ్య బోధన చేశారు. ప్రిన్సిపాల్ దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ, విజయడైరీని ఈ ప్రజాప్రభుత్వం కాపాడుతుంది

### - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మదర్ డైయిరీ, విజయ్ డైయిరీని కాపాడుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు బోనస్ ఇస్తానని చెప్పి పది సంవత్సరాలుగా విజయడైయిరీని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. రైతులకు సంబంధించిన డైయిరీలకు 100లకోట్ల బకాయిలు పడ్డాయన్నారు. విజయ,మదర్ డైయిరీలను నిర్వీర్యం చేసి తన స్వంత కంపెనీలతో నకిలీ పాలతో ఆస్పత్రిలకు,హాస్టల్స్ కి పంపిణీ చేశారన్నారు. మదర్ డైయిరీ, విజయ డైయిరీ కాపాడుకుంటామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాకు హామీ ఇవ్వటం జరిగిందన్నారు. తెలంగాణలో రైతులకు చెల్లించాల్సిన బోనస్ ఇస్తూ రైతులకు పెద్దపీట వేస్తామన్నారు. టెండర్ల ధ్వార ఆస్పత్రిలకు, హాస్టల్స్‌కు పాలను సరఫరా చేస్తామన్నారు. గత పదేళ్లలో డెయిరీల్లో బీఆర్ఎస్ నాయకులు పంది కొక్కుల్లా మెక్కారని, డెయిరీలపై జరిగిన అవినీతిపై విచారణ చెపిస్తామన్నారు.



# విశ్వకర్మ పథకం లాగిన్ అవకాశం కల్పించాలి



నాగారం, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పథకాన్ని మంజూరు చేయడం గురించి కోరుతూ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమంలో నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన పలువురు వినతి పత్రం అందించారు. తమ గ్రామం నుండి సుమారు వందమంది విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ కూడా రిజిస్ట్రేషన్ లాగిన్ కాకపోవడంతో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు నేటి వరకు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నందున వెంటనే లాగిన్ అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫణిగిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగు వెంకన్న సరస్వతి, బిఎస్‌పి జిల్లా నాయకుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తోపాటు పలువురు గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ యాదయ్య

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అక్షర కంటి ఆసుపత్రి ఆప్టికల్స్ దేవరకొండ వారి సహకారంతో సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ఎస్ఐ బి.యాదయ్య ప్రారంభించి మాట్లాడారు. చింతపల్లి ప్రెస్‌అసోసియేషన్ జర్నలిస్టులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ప్రజలకు తన వంతు సహకారంగా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలను వెలిక్కి తీయడంతో పాటు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది కంటి వైద్య పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, పత్రిక విలేకరులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బైటక్ ఆదివారం ప్రముఖులచే సమావేశం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాబోవు విజయదశమికి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భాన ప్రతి మండలంలో సంస్కృతికి, జాతీయభావం బోధన చేసే దేవాలయాలు సరస్వతి శిశు మందిర్ పాఠశాలలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని బైటెక్ నిర్వహించడం జరిగింది. ఆర్ఎస్ఎస్ నల్గొండ విభాగ్ ప్రచారక్ సత్యం జీ శిశు మందిర్ విభాగ్ ప్రముఖ్ నరేంద్రరావు బైటేక్ తీసుకోవడం జరిగింది. వచ్చే ఆదివారం 29/ 9/2024 మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకి జాతీయ భావం కలిగిన, మన సంస్కృత భావనతో ఉన్న ప్రముఖుల



అందరినీ కలిసి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆదివారం జరగబోయే సమావేశంలో విభాగ్ అధికారులు పాల్గొని మార్గదర్శనం చేస్తారని తెలిపారు.

# ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కృషి

## డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి






భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అర్హత కలిగిన ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన అన్నారు. రైతులకు దసరా వరకు రైతు భరోసా అందించడానికి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. పోచంపల్లి పిఎసిఎస్ సెంటర్ కు ధాన్యం కొనుగోలు సంబంధించిన కమిషన్ రెండు కోట్ల 50 లక్షల వెంటనే మంజూరు చేస్తున్నానని ఆయన తెలిపారు. రైతులకు రుణాలు అందించే విధంగా పోచంపల్లి డిసిసి బ్యాంకుకు 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం భరోసా అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకమండలి ఆయనని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, నాయకులు కోట మల్లారెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ రంగయ్య, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, రామసాని చంద్రశేఖర్ రెడ్డి, రాజ మల్లేష్, ఉండాటి మల్లేష్, మైల గణేష్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, అలివేలు, నల్లకిష్టమ్మ, ఎడ్ల సహదేవ్, కంబాలపల్లి సత్తయ్య, గుర్రం నర్సిరెడ్డి, సీఈవో బాల్ రెడ్డి, సిబ్బంది శ్రీధర్ రెడ్డి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి బోర్డు తరుపుననే గోశాలను ఏర్పాటు చేయాలి



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని శ్రీరాం నగర్‌లో ఉన్న గోవిందా క్షేత్రం దేవాలయంలో సోమవారం హిందూ బంధువులు,తిరుమల లో ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారికి నిత్యం జరుగు కైంకర్యాలలో లడ్డు ప్రసాదం అతి ముఖ్యమైనది.ఇట్టి ప్రసాదం తయారిలో స్వచ్ఛమైన నేతిని వాడకుండ గొడ్డుమాంసంతో మరియు చేపల నుండి తీసిన తైలంతో నెయ్యిని తయారు చేసి ,అట్టి లడ్డు ప్రసాదంను స్వామి వారికి,మరియు భక్తులకు గత ప్రభుత్వం పాలకమండలి ఘోర తప్పిదం చేసినదని,ఇట్టి ఘోరంను భక్తులు క్షమించాలని,ఈ తప్పిదానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని,రాబోవు రోజులలో మరల ఇలాంటి తప్పిదాలు జరగకుండ టిటిడి బోర్డు తరుపుననే టోశాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ పూజా కార్యక్రమములో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,ఆలయ కమీటి సభ్యులు పసుపునూరి నాగభూషణం,మునిప్సాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పోద్దుటూరి నాగేంధర్,కూరెళ్ళ జనార్దన్,సోమ రామకృష్ణ,సతీష్,రాజేష్,బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,వాసవి క్లబ్ సభ్యులు ఆకుల రమేష్,చీకటిమల్ల రాములు,పాలకుర్తి వేణుమాధవ్,రాచమళ్ళ రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది. అభివృద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.